# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 31 అక్టోబర్ 2024

Digital Edition


# గొప్ప మనసు చాటుకున్న..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి వెంకట్ రెడ్డి



ప్రజా గొంతుక డెస్క్ మెడిసిన్లో సీటు సాధించినప్పటికీ ఫీజు కట్టే ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థినికి సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారు.మెడిసిన్లో సీటు సాధించినప్పటికీ ఫీజు కట్టే ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థినికి సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చదువుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. కుమురంభీం జిల్లా జైనూరు మండలం జెండాగూడ గ్రామానికి చెందిన సాయిశ్రద్ధ నీట్ ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ లో సీటు పొందారు. అయితే ఫీజు కట్టే ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారని సీఎం దృష్టికి రావడంతో.. ఆమెను పిలిపించి ఆర్థిక సాయం చేశారు. డాక్టర్ కావాలన్న సాయిశ్రద్ధ కల నెరవేర్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి హామీ . ఇచ్చారు. సీఎంకు సాయిశ్రద్ధ, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.చదివే స్తోమత లేక కూలీ పనికి వెళ్తొంది. వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న మంత్రి



కోమటిరెడ్డి చలించిపోయారు. వెంటనే వారిని పిలిపించుకుని మాట్లాడారు.మరోసారి గొప్ప మనసు చాటుకున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి. చదువుల తల్లికి అండగా ఉంటాని భరోసా ఇచ్చారు. ఎంబీబీఎస్ సీటొచ్చినా. పనులకు వెళ్తున్న విద్యార్థిని గురించి తెలుసుకుని చలించిపోయారు. వెంటనే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చదువుకునేందుకు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు.మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, సలాబత్ పూర్ గ్రామానికి చెందిన కాట్రోజు సుమలత మెడిసిన్లో ఉత్తమ ర్యాంక్ సాధించింది. కుటుంబ పరిస్థితులు తెలిసి చదివే స్తోమత లేక కూలీ పనికి వెళ్తొంది. వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి చలించిపోయారు. వెంటనే వారిని పిలిపించుకుని మాట్లాడారు. ప్రతిభావంతురాలైన సుమలత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుగా మారకూడదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. తాను సుమలతకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇవ్వడమే కాదు, సుమలత, తండ్రి శివరాంకు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఈ సంవత్సరం చదువులకు కావల్సిన ఆర్థిక సహాయం అందించారు. పుస్తకాలు, బట్టలు ఇతర ఖర్చులకూ ఆర్థిక సహాయం చేశారు. మంచిగా చదువుకొని డాక్టర్ గా పేద ప్రజలకు సేవ చేయాలని ఆశీర్వదించారు.. ఏ ఇబ్బంది ఉన్నా నేనున్నాని భరోసా కల్పించారు.

# కులగణనలో దేశానికే

## రోల్ మోడల్ గా తెలంగాణ

ప్రజా గొంతుక డెస్క్ కులగణనలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు.రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్లో జరిగిన సమావేశంలో పాల్గొన్న సీఎం.. ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు.కుల గణనపై



సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్ గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి పంపుతామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమారౌడ్ స్పష్టం చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నే సమావేశంలో పాల్గొన్నారు.

# సంతకం చేసినప్పుడు తెలియదా?.



ప్రజా గొంతుక డెస్క్ వైకాపా అధ్యక్షుడు జగన్ బెయిల్ రద్దుకు కుట్రగా ఆ పార్టీ నేతలు పేర్కొనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.వైకాపా అధ్యక్షుడు జగన్ బెయిల్ రద్దుకు కుట్రగా ఆ పార్టీ నేతలు పేర్కొనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్తో ఆస్తుల వివాదం నేపథ్యంలో ఆమె మరోసారి స్పందించారు."ఈడీ అటాచ్ చేసింది షేర్లు కాదు.. రూ.32కోట్ల విలువైన కంపెనీ స్థిరాస్తి. షేర్ల బదలాయింపుపై ఎలాంటి ఆంక్షలు, అభ్యంతరాలు లేవు. స్టేటస్కో ఉన్నది షేర్లపై కాదు. గతంలోనూ ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. వాటికి స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్, బదిలీలు మాత్రం ఆపలేదు. ఈడీ అటాచ్ చేసినందువల్ల షేర్ల బదిలీ చేయకూడదనడం హాస్యాస్పదం. నాకు 100 శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై జగన్ సంతకం చేశారు. బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు తెలియదా?2021లో రూ.42 కోట్లకు క్లాసిక్ రియాలిటీ, సండూర్, సరస్వతి షేర్లను విజయమ్మకు ఎలా అమ్మారు? బెయిల్ రద్దవుతుందని షేర్లు విక్రయించినప్పుడు తెలియదా? అలా అమ్మడం స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా? షేర్ల బదిలీకి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని మీకు తెలుసు. షేర్లు విక్రయించి ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారు. జగన్ బెయిల్కు వచ్చిన ఇబ్బందేమీ లేదని విజయమ్మకు తెలుసు." అని షర్మిల పేర్కొన్నారు.

# త్వరలో వరంగల్ కు

## 82 ఎలక్ట్రిక్ బస్సులు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) త్వరలో వరంగల్ ప్రాంతంలో 82 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. హైదరాబాద్, నిజామాబాద్, ఏటూరునాగారం, మంగపేట, ఖమ్మం, భూపాలపల్లి రూట్లలో 82 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు టీజీఆర్టీసీ అధికారులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) త్వరలో వరంగల్ ప్రాంతంలో 82 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. హైదరాబాద్, నిజామాబాద్, ఏటూరునాగారం, మంగపేట, ఖమ్మం, భూపాలపల్లి రూట్లలో 82 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు టీజీఆర్టీసీ అధికారులు తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల్లో సూపర్ లగ్జరీ (18), డీలక్స్ (14), సెమీ డీలక్స్ (21), ఎక్స్ప్రెస్ (29) ఉన్నాయి. ఢిల్లీకి చెందిన జేబీఎం కంపెనీ ఈ బస్సులను స్థూల కాంట్రాక్ట్ ప్రాతిపదికన నడపడానికి అంగీకరించింది. గ్రేటర్ వరంగల్ రీజియన్ పరిధిలోని బస్సుల నిర్వహణను నిర్వహిస్తున్న వరంగల్-2 డిపోలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.సూపర్ లగ్జరీ బస్సుల్లో 41 సీటింగ్ సామర్థ్యం, డీలక్స్లో 2o2 సీటింగ్ ప్యాటర్న్ 45 సీట్లు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో 2o3 సీటింగ్ ప్యాటర్న్లో 55 సీట్లు ఉంటాయని, ముందు, వెనుక ఎయిర్ సస్పెన్షన్ ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యం కోసం, 1 నెల బ్యాకప్తో క్యాబిన్, సెలూన్లో రెండు అంతర్గత భద్రతా కెమెరాలు. ఈ బస్సుల్లో వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్, ప్రతి సీటుకు పానిక్ బజర్, మొబైల్ యుఎస్బి ఛార్జింగ్ సదుపాయం, 12 హై వోల్టేజీ బ్యాటరీలు, రెండు లోవోల్టేజీ బ్యాటరీలు ఉంటాయి, ఇవి ఒక్కసారి ఫుల్ ఛార్జింగ్తో 360 కిలోమీటర్లు ప్రయాణించేలా చేస్తాయి.

# సొమ్ము కేంద్రానిది


## పేరు ఇందిరమ్మది



ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ స్థానంలోకి బీజేపీ పోదని.. బీఆర్ఎస్కు ప్రజలు వీఆర్ఎస్ (రిటైర్ మెంట్)ఇచ్చారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తుంది.. ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్కే పరిమితమయ్యారని.. కేటీఆర్ రేవ్ పార్టీలని తిరుగుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుక్క తోక పటాకులు పేలుతాయా లేక సూతిల్ బాంబులు పేలుతాయో చూడాలన్నారు. అవినీతి పరులను అరెస్ట్ చేస్తే స్వాగతిస్తామన్నారు. ఆరు నెలల కింద కేంద్రం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 12వందల కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో కరెంట్ బిల్లులు కట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామ పంచాయతీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.సొమ్ము కేంద్రానిది అయితే ఇందిరమ్మ పేరు పెట్టారన్నారు. ఇందిరమ్మ కమిటీలు ఇళ్ళ లబ్దిదారులను ఎంపిక చేస్తే అడ్డుకుంటామన్నారు. ఇందిరమ్మ కమిటీలకు ఒక విధానం లేదంటూ ఆయన వ్యాఖ్యానించారు. . గ్రామ సభలు పెట్టి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను ఎంపిక చేయాలి తప్పితే.. ఇందిరమ్మ కమిటీల ద్వారా కాదన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇళ్లను పంపిణీ చేయడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోందన్నారు. గ్రామ పంచాయతీకి ఎన్నికలు పెట్టే ధైర్యం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో బీజేపీ భాగస్వామ్యం లేదని ఆయన తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు చెల్లుబాటు కాదన్న ఆయన.. దీనిపై సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్తామన్నారు. పేదలు నివసించే 15 కిలోమీటర్లు వదిలిపెట్టి మిగతా మూసీ పరీవాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు ప్రభుత్వానికి సూచించారు.

# దీపం పథకానికి

## రూ.2,684 కోట్లు మంజూరు



ప్రజా గొంతుక డెస్క్ దీపావళి కానుకగా సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత సిలిండర్ల పథకం అమల్లోకి తీసుకురాబోతోంది ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం.. ఇప్పటికే దీనికి సంబంధించిన గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమైన విషయం విదితమే.. అయితే, ఈ పథకం లబ్ధిదారులకు గుడ్న్యూస్ చెబుతూ.. దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. మొదటి విడతకు అయ్యే ఖర్చు 894 కోట్ల రూపాయల మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు ఈ రోజు అందజేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. నిన్నటి నుంచి అమల్లోకి వచ్చేసింది దీపం -2 పథకం.. ఇక, 1వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు..సచివాలయంలో.. హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ఈ సబ్సిడీ మొత్తాన్ని ఈ రోజు అందించారు సీఎం చంద్రబాబు.. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. ఇక, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# తెలంగాణ లో మరో కొత్త రహదారి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణలో మరో కొత్త రహదారి అందుబాటులోకి రానుంది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు -స్కిల్ యూనివర్సిటీ- రీజినల్ రింగు రోడ్డు కనెక్ట్ చేసేందుకు ఈ రోడ్డు నిర్మిస్తున్నారు. దాదాపు 40 కి.మీ మేర ఈ రహదారిని తలపెట్టారు. హైదరాబాద్ శివారు రావిర్యాల నుంచి ఆమన్‌గల్ మండలం ఆకుతోటపల్లి వరకు పలు గ్రామాల మీదుగా రోడ్డు నిర్మిస్తారు. దీంతో ఆయా గ్రామాలకు మహర్దశ పట్టనుంది. భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. ఈ హైవేను ఔటర్ రింగు రోడ్డు మాదిరిగా 200 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. ఈ మేరకు రావిర్యాల నుంచి ఆకుతోటపల్లి వరకూ ఉన్న మార్గంలోని కొన్ని గ్రామాల మీదుగా ఈ వెళ్లనుంది. ఇప్పటికే భూసేకరణపై రెవెన్యూ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కాగా, ఈ రోడ్డు పూర్తయితే ఆయా గ్రామాలకు మహర్దశ పట్టనుంది. భూముల ధరలకు రెక్కలు రానున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నూజివీడు సీడ్స్ వారి నవనీత్ పత్తి పంటపై క్షేత్ర ప్రదర్శన



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా:అక్టోబర్:30

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని నెల్లికల్ గ్రామానికి చెందిన జే రమేష్ అనే రైతు క్షేత్రంలో సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి నవనీత్ ఎన్ సి ఎస్- 929 అనే పత్తి రకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. నవనీత్ అనే పత్తి వంగడం అన్ని రకాల నేలలకు అనుకూలం, అన్ని రకాల రసం పీల్చే పురుగు తట్టుకొనే శక్తి కలిగి వుంటుంది. ఈ రకం పత్తి వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను అనుకూలం, అలాగే గులాబి రంగు పురుగు ఉధృతి నుండీ తప్పించుకొని మొదటి కోతలోనే 80శాతం పత్తి తీసుకోవడానికి అనుకూలంగా ఉండి అధిక దిగుబడి అందిస్తుంది. అధిక మొక్కల సాంద్రత పద్ధతికి అనుకూలంగా ఉంటుందని టీఎస్ఎల్ సైదులు తెలిపారు. స్థానిక డిస్టిబూటర్ కోటేశ్వరరావు మాట్లాడుతు ఖర్చు తక్కువ అధిక దిగుబడి అన్నారు. అలాగే డీలర్స్ మరియు వివిధ గ్రామాలనుండి రైతులు పాల్గొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు నూజివీడు ప్రతినిధి ఎం ఓ యాద.రాము, యం డి ఓ బాలకృష్ణ పాల్గోన్నారు.

## ఆయకట్టుదారుల సమావేశంలో

# పాల్గొన్నడాక్టర్ తెల్లం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, సత్యనారాయణ పురం నందు రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన తాలిపేరు ప్రాజెక్టు క్రింద సాగు చేయుచున్న ఆయకట్టుదారుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చర్ల మరియు దుమ్ముగూడెం మండలాల్లో గల తాలిపేరు ప్రాజెక్టు ఆయకట్టుదారులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి జోన్ 2 ఆర్డి8నుండి ఆర్డి 24 వరకురెండవ పంట కు తాలిపేరు నీరు 50 రోజులకు పంట ఒకసారి, 40 రోజులకు పంటకు నీరు వదలాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇరిగేషన్ అధికారులు,మండలాధికారులు,చర్ల దుమ్ముగూడెం మండలాల రైతులు,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలి

సంగిశెట్టి క్రిస్టఫర్ యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి జైలు జీవితం గడిపి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మలిదశ ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఉద్యమకారులను గుర్తించడంలో. ఆలస్యం ఎందుకు జరుగుతుందో అని ఆయన ప్రశ్నించారు పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు ఆయా జిల్లాలలో జైలులో. ఉద్యమకారుల ఐడెంటి కార్డులు ద్వారా అలాగే పోలీస్ స్టేషన్లో. ఎఫ్ఐఆర్.. రిమాండ్ కాఫీ. చార్జి సీట్. కాపీ. వీటన్నిటిని పరిశీలించి.ప్రజా పాలన కార్యక్రమంలో నమోదు చేసుకున్న వాటి వివరాలను సేకరించడంలో గుర్తించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారులకు నమ్మకం ఉన్నదని వెంటనే ఉద్యమకారులను గుర్తించి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు

# వార్డు నెంబర్ నుండి ఎంపీ

## వరకు మైనారిటీలకురిజర్వేషన్ కల్పించాలి

అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహమ్మద్ మహబూబ్ అలీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపడుతున్న సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహమ్మద్ మహబూబ్ అలీ తెలిపారు. అన్ని కులాలకు అన్ని మతాలకు రాజకీ యరిజర్వేషన్లు ఉన్నవి కానీ తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్లు లేవు కాబట్టి ఈ కుల గణన అనంతరం ముస్లిం మైనారిటీలకు 20 అసెంబ్లీ స్థానాలు ఐదు పార్లమెంట్ స్థానాలు రిజర్వేషన్ల ద్వారా కేటాయించాలని అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ మహబూబ్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ స్థానాల్లో ముస్లిం మైనార్టీలు ఉండాలి. పార్లమెంట్ స్థానాల్లో ముస్లిం మైనార్టీలు ఉండాలి. ఎందుకంటే గత 50 సంవత్సరాల నుండి ముస్లిం మైనారిటీలు రాజకీయంగా ఎదగడం లేదు మాకు కూడా అసెంబ్లీ స్థానాలు పార్లమెంటు స్థానాలు కేటాయించినట్లయితే వెనుకబడ్డ మైనారిటీలు గురించి అసెంబ్లీలో ప్రస్తావించి పార్లమెంటులో సమస్యలను తీసుకుపోయి పరిష్కరించే విధంగా మాకు ధైర్యం ఉంటుందన్నారు.మా హక్కులను మేము పరిష్కరించుకునే విధంగా ఆ నమ్మకం మాకు కలుగుతుంది. కాబట్టి ఈ కులగనన అనంతరం ముస్లిం మైనార్టీలకు 20 అసెంబ్లీ స్థానాలు 5పార్లమెంటు స్థానాలు కేటాయించాలని తెలంగాణ ముఖ్యమంత్రి లరేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి తెలియపరుస్తున్నాం మా గురించి మైనారిటీల గురించి ఆలోచన చేసి విన్నపాన్ని స్వీకరించి మాకు తగిన న్యాయం చేయాలని కోరారు.

# .చర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కరెంట్ చార్జీలు పెంచి రూ.18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపాలనే ప్రయత్నాన్ని ఆపినందుకు గాను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ సంబరాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు గారి ఆదేశాల మేరకు చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు. ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో స్వీట్స్ పంపిణీ బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు.అజీజ్. దొడ్డి సూరిబాబు.ఇరస వడ్ల రాము.తోటపల్లి మాధవరావు.పంజా రాజు.కాకి అనిల్. కారం కన్నారావు.తడికల బుల్లేబ్బాయి. వేములవాడ కృష్ణఅర్జున్.కుప్పాల నిరంజన్.సృజన్.కుక్కడపు సాయి. వానపల్లి శ్రీను.తదితరులు పాల్గొన్నారు.

# రెండవసారి సిపిఎం మండల

## కార్యదర్శిగా సిరిపంగి స్వామి ఎన్నిక

వలిగొండ అక్టోబర్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల సిపిఎం మండల కార్యదర్శిగా సిరి పంగి స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు విద్యార్థి ఉద్యమం నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నానని భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటలతో నిరంతరం ప్రజల్లో ఉంటామని ఆయన అన్నారు

# కలెక్టర్ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా

## కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన



ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు
జి. రాధిక, ఆశ్రీత ఎన్జీవో, సోషల్ వర్కర్
ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గారిని, ఏఐటీయుసి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు మరియు జి. రాధిక, ఆశ్రీత ఎన్జీవో కమిటీకి చెందిన సామాజిక సేవకురాలు, బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో, రాధిక గారు కలెక్టర్‌కు బోకే అందించి, కొత్త పదవీ బాధ్యతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ సందర్భంగా ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు కూడా అందించారు మరియు తమ సంస్థ తరపున సంపూర్ణ మద్దతు అందించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంలో, రిపోర్టర్ రాజమోని రవీందర్ గౌడ్ కూడా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాల్య వివాహాలు మరియు బాల కార్మికుల నిర్మూలనపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, అశ్రీత ఎన్జీవోతో కలిసి మరింత కృషి చేయనున్నట్టు తెలిపారు.

# పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి

దేగల పాండు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు
వలిగొండ అక్టోబర్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి



పత్తి కొనుగోలు.కేంద్రాలు వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలని. బిఆర్ఎస్. సీనియర్ నాయకులు దేగల పాండు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. .రైతులనుండి పత్తి ని కొనుగోలు చేయాలని దేగల పాండు యాదవ్ డిమాండ్ చేశారు. పత్తి పంట వేసినప్పుడు సరైన వర్షాలు లేక నానా ఇబ్బందులు పడిన రైతులు ఇప్పుడు పంట చేతికి వస్తున్న సమయం లో అకాల వర్షాలు పడి రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది ఆయన అన్నారు. దీన్నే ఆసరా గా తీసుకొని దళారులు తక్కువ ధరకు తీసుకొని నష్టం చేస్తున్నారనీ. ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పంధించి పత్తి కొనుగోలు కేంద్రల ద్వారా నేరుగా రైతుల నుండి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ సర్కార్‌పై ఇ.శ్రీను నాయక్ ఫైర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గ్రామాలు బాగుండాలని కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇ శ్రీను నాయక్ అన్నారు. ఆరునెలల క్రితం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని.. కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన నిధులు దారి మళ్లించారని అయన మండిపడ్డారు. ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.600 కోట్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో పంచాయతీ సెక్రటరీలు కూడా సొంత డబ్బుతో పనులు చేయించారన్నారు.

## బాధితులకు మరింత న్యాయం చేకూరేలా కొత్త చట్టాలు. నూతన చట్టాలు వాటి అమలు పై సమీక్షా సమావేశం

నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. కొత్త చట్టాలపై ఒక రోజు శిక్షణా తరగతి. జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి):



బుధవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు నూతన చట్టాలు వాటి అమలు పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ.. నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భారతీయ న్యాయ సంహిత(%దీచీ%), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (%దీచీూ%), భారతీయ సాక్ష్యా అధినియం-2023 పై జిల్లాలలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇది వరకే శిక్షణ ఇచ్చామని జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా భారతీయ న్యాయ సంహిత (%దీచీ%), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (%దీచీూ%), భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలు అమలులోకి వచ్చాయని అన్నారు. ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో, శిక్షలలో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు ఈ కొత్త చట్టాలు వీలుగా ఉంటాయన్నారు. అధికారులు, సిబ్బంది కొత్త చట్టాలను నేర్చుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. బుధవారం సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ. అడ్మిన్ శ్రీ. ఎస్. మహేందర్ గారు,తూప్రాన్ డిఎస్పీ శ్రీ. వెంకట రెడ్డి గారు,మెదక్ డిఎస్పీ. శ్రీ. ప్రసన్న కుమార్ గారు,ఎస్బీ సిఐ శ్రీ. సందీప్ రెడ్డి ,డీసీఆర్బీ సిఐ శ్రీ. మధుసూదన్ గౌడ్ , జిల్లా సిఐ లు జిల్లా ఎస్.ఐలు ఐటీ కోర్ సిబ్బంది అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ బీసీ విద్యార్థుల సొసైటీ గేమ్స్ లో విజయ కేతనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జునసాగర్ నియోజకవర్గం: అక్టోబర్: 30




నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీ ఆటల పోటీలలో విజయ బావుట ఎగురవేశారు.ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ,కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు మానసిక వికాసానికి శరీరధారుఢ్యానికి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం వారికి మెడల్స్ ను మెమొంటోలు అందజేశారు.ఈనెల 27వ తేదీ నుండి 29 వరకు అనంతారంలో జరిగిన సొసైటీ ఆటల పోటీలలో వివిధ విభాగాలలో పాల్గొన్న విద్యార్థులు ఇలా ఉన్నాయి. 19 సంవత్సరాల విభాగంలో100 మీటర్ల పరుగు పందెంలో ప్రేమ్ కుమార్ మొదటి బహుమతి సాధించగా 800 మీటర్లు 1500 మీటర్లు విభాగంలో జె. సాయి ద్వితీయ బహుమతి 3 కె విభాగంలో నందకిషోర్ ప్రథమ బహుమతి సాధించారు.హైజంపులో శ్రీకాంత్ మొదటి బహుమతి, డిస్కస్ త్రో, షాట్ పుట్ లో భరత్ రెండవ బహుమతి, చెస్ ఆటలో సిద్దు మొదటి బహుమతి, మార్చ్ ఫాస్ట్ లో మొదటి బహుమతి సాధించారు 14 సంవత్సరాల విద్యార్థుల ఆటల పోటీల లో100,200, మీటర్లలో చరణ్ ద్వితీయ బహుమతి 600 మీటర్ల పరుగు పందెంలో చరణ్ మొదటి బహుమతిని సాధించాడు ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల పిడి జ్యోతి, పి ఈ టి నరసింహ ఎస్కార్ట్ టీచర్లు శ్రీనివాస్, సైదులు, టీచర్లు పాల్గొన్నారు

## జన్మదినం సందర్భంగా 11వ సారి రక్తదానం చేయడం అభినందనీయం..

సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న క్యాతం వెన్నెల సృజన్...
ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..
ప్రజాగొంతుక ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్. అక్టోబర్. 30.24.



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు క్యాతం వెన్నెల సృజన్ ఈరోజు జన్మదిన సందర్భంగా 11వసారి ఏ పాజిటివ్ రక్తాన్ని ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి జన్మదినానికి రక్తదానం చేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్న రక్తదాత క్యాతం వెన్నెల సృజన్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ వారి జీవితాల్లో ప్రత్యేకమైన రోజులను పురస్కరించుకొని రక్తదానానికి ముందుకు రావాలని,ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చునని రక్తదానం ప్రాణదానం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని అన్నారు. దేశవ్యాప్తంగా సకాలంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది క్యాతం సిద్ధ రాములు,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ ప్రమోద్ కుమార్ లు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలి

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యం డి .షానూర్
భువనగిరి అక్టోబర్ 30. ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని, జర్నలిస్ట్ పై తప్పుడు కేసులు బనయించి అక్రమ అరెస్టులు చేస్తున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణ కొరకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకపై జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా పసియోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్, గడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

## క్రీడల్లో విద్యార్థులు మెదక్ జిల్లా ఖ్యాతిని దేశ స్థాయిలో నిలపాలి...

జిల్లా విద్యాధికారి రాధా కిషన్... ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట):



విద్యార్థులు క్రీడల్లో మెదక్ జిల్లా ఖ్యాతిని దేశ స్థాయిలు నేలపాలని మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో గత రెండు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు బుధవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో అత్యున్నత స్థాయికి ఎదిగి, రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు, క్రీడల వల్ల శారీరక దేహ దారుఢ్యమే కాకుండా మానసిక ఆరోగ్యం ఎంతగానో మెరుగుపడుతుందన్నారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం విద్య వైపే వెళ్లే విధంగా చూస్తారని, అలాకాకుండా క్రీడల వైపు వెళ్తే దేశ స్థాయిలో కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు వస్తుందని గుర్తించాల్సిందిగా రాధా కిషన్ సూచించారు. రెండవ రోజు జరిగిన బాలికల కబడ్డీ పోటీల్లో అండర్ 17 విభాగంలో కౌడిపల్లి మండలం మొదటి స్థానంలో నిల్వగా, కొల్చారం రెండు స్థానాన్ని దక్కించుకుంది. ఇక అండర్ 14 విభాగం లో చేగుంట మొదటి స్థానంలో నిలవగా రెండో స్థానాన్ని కొల్చారం దక్కించుకుంది. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి జిల్లా స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఈకార్యక్రమంలో ఎస్జిఎఫ్ కార్యదర్శి రమేష్, జిల్లా పీఈటీల సంఘం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, శ్రీధర్ రెడ్డి పాపన్నపేట పిడి రమేష్, మధుసూదన్, మాధవరెడ్డి, రవి, శ్రీవిద్య, స్వప్న, స్వాతి, రాధిక ఫాతిమాలతో పాటు ఉపాధ్యాయులు మంగ నరసింహులు, అనిల్ వివిధ మండలాల పీఈటీలు క్రీడాకారులు పాల్గొనగా, వీరికి అవసరమైన వసతుల కల్పన కు కృషి చేసిన పాపన్నపేట నాయకులు నిటలాక్షప్ప, గౌస్ లను డీఈవో రాధా కిషన్ ప్రత్యేకంగా అభినందించారు.

## పంటలకు మద్దతు ధర కల్పించాలని ఆర్డీవో కు వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట అక్టోబర్ మొదటి వారంలో పత్తి మూడో వారంలో వరి ధాన్యం కోతలు ప్రారంభం అయినాయి ఎడపదడప వర్షాల వల్ల రైతులు పంట నిల్వ చేసుకోలేక సరియైన టైం కు ప్రభుత్వం వరి ధాన్యం పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వల్ల ప్రభుత్వం పత్తి క్వింటాల్ ధర 7500 ఓరి క్వింటాల్ ధర 2322 రూపాయలకు పంటలకు మద్దతు ధర ఉండగా మా మధ్య దళారులు పత్తి క్వింటాల్ ధర 5,500 నుండి 6200 రూపాయలకు వరి ధాన్యం క్వింటాలు ద్వారా 1950 దళారుల చేతుల్లో రైతులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు ప్రభుత్వం అక్కడక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా కొన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. ప్రారంభోత్సవాలకు పరిమితం అయినది తక్షణమేపూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని చౌటుప్పల్ఆర్డిఓ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి బూర్గు కృష్ణారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు పొట్ట శ్రీనివాస్ సంజీవరెడ్డి మండల రైతు సంఘం అధ్యక్షులు చీరిక అలివేలు రాగిరి కిష్టయ్య తడక మోహన్ సప్పిడి రాఘవరెడ్డి జక్కిడి గోపాల్ రెడ్డి కొండ శ్రీశైలం ఆకుల ధర్మయ్య సత్తిరెడ్డి యాదయ్య ఆదిమూల నందీశ్వర్ బండారు నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

కాంగ్రెస్ యువజన నాయకుడు మంగీలాల్ చోహన్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన విషయాలు పంచుకున్నారు"ఈ దీపావళి పండుగ మనందరికీ చీకటిని తొలగించి కాంతి నింపాలని, ఆరోగ్యం మరియు సంతోషాన్ని ప్రసాదించాలనే లక్ష్మీదేవిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. ఈ పండుగ హిందూ మతంలో ముఖ్యమైనదిగా మాత్రమే కాకుండా, జైనులు, బౌద్ధులు, సిక్కులు మరియు ఇతర మతస్థులందరూ కలిసి జరుపుకునే పండుగ. దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను సెలబ్రేట్ చేస్తారు."అలాగే, "ఆ లక్ష్మీదేవి కటాక్షాలు అన్ని రైతులు, పిల్లలు మరియు పశు వులపై ప్రసాదించి, మంచి వెలుగులో నింపాలని కోరుకుంటున్నాను," అని మంగీలాల్ చోహన్ అన్నారు.దీపావళి మీకు మరియు మీ కుటుంబానికి ఆనందం మరియు సంతోషాన్ని చేకూర్చాలని ఆకాంక్షిస్తూ, ఈ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రసవం తల్లీబిడ్డ క్షేమం

ప్రజాగొంతుక :అక్టోబర్ 30 : కోటపల్లి




పురిటి నొప్పులతో బాధపడుతున్న నిండు గర్భిణీకి 108 ఈఎంటీ షహబాజ్ పురుడుపోశాడు. కోటపల్లి మండల మల్లంపేట్ గ్రామానికి చెందిన బండి శారద బుధవారం రోజున పురిటినొప్పులతో బాధపడుతుండగా కుటుంబసభ్యుల సమాచారం మేరకు 108 సిబ్బంది ఈఎంటీ షహబాజ్, పైలట్ ఫరీద్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే పురిటినొప్పులు అధికం కావడంతో అధికారుల సూచనల మేరకు ఈఎంటీ షహబాజ్ గర్భిణీకి ఇంట్లోనే పురుడుపోయగా, ఆడబిడ్డ జన్మించింది. తల్లీ బిడ్డ ఇరువురు క్షేమం కాగా మెరుగైన వైద్యం కోసం కోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలోనూ అనేక అత్యవసర సమయాల్లో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీల పట్ల చాకచక్యంగా వ్యవహరించి సాధారణ ప్రసవాలు చేసి ఈఎంటీ షహబాజ్ వారి ప్రాణాలను కాపాడగా, నేడు మరోమారు అతడిని పైలట్ ఫరీద్ ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్ మరియు మంచిర్యాల కార్యనిర్వహన అధికారి సంపత్ అభినందించారు.

# భీంపాక పిచ్చయ్య కు ఘన నివాళి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ అక్టోబర్:30
చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

నల్లగొండ జిల్లా చిట్యాల మండలానికి చెందిన ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఏర్పుల రాకేష్,ఏర్పుల రాజేష్ తాత భీంపాక పిచ్చయ్య వృద్ధాప్యం తో చిట్యాల పట్టణ కేంద్రంలో తెల్లవారుజామున మరణించడం జరిగింది ఆయన పార్థివ దేహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పాల కృష్ణ మాదిగ, నాయకులు ఏర్పుల గణేష్,మాచర్ల యాదగిరి, ఊట్కూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లు ధాన్యం కు బ్యాంక్ పూచికతు ఇవ్వాలి:





ప్రజాగొంతుక. ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్. అక్టోబర్. 30.24.

కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో బుధ వారం ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024-25 సంవత్సరం వరి ధాన్యాన్ని తీసుకునే ప్రతి మిల్లర్ వ్యక్తిగత బ్యాంక్ పూచీకతు తప్పనిసరిగా సమర్పించవలసిందిగా కోరారు. అలాగే మిల్లర్లు ధాన్యాన్ని తొందరగా మిల్లులో దించుకోవాలని ఆయన సూచించారు. అలాగే మిల్లర్లూ, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా మేనేజర్ రాజేందర్, డి.సి.ఎస్.ఓ.నరసింహారావు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ డ్యాం ప్రధాన క్రస్ట్ గేట్లు మూసివేత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం అక్టోబర్ :30

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మూసివేసినఅధికారులు.శ్రీశైలం జలాశయం నుంచి తగ్గిన ఇన్‌ఫ్లో.ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో: 50,149క్యూసెక్కులు.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం.590 అడుగులు.ప్రస్తుత నీటిమట్టం 589.90అడుగులు.పూర్తి స్థాయి నీటి నిల్వ : 312.0450టీఎంసీలు.ప్రస్తుత నీటి నిల్వ : 311.7462టీఎంసీలు.విద్యుత్ ఉత్పత్తి కోసం 29,791క్యూసెక్కుల నీటి విడుదల.

## ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం

# కరపత్రం ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజక వర్గం అక్టోబర్ :30



నవంబర్ 3న హైదరాబాద్ లో జరిగే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం కరపత్రం ను యన్జి కాలేజీ మైదానంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మేకల మధు అవిష్కరించారు ఈ సందర్భంగా మేకల మధు మాట్లాడుతూ: ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనరీకి తెలంగాణ రాష్ట్రం లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలందరి తరుపున ఉన్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని అన్నారు. ఈ కార్యకర్తల మహా సమ్మేళనంలో ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారధన్ మహారాజ్ ధర్మ సమాజ్ పార్టీ యొక్క తదుపరి కార్యాచరణను నవంబర్ 3న ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మేకల మధు కరుణాకర్ సాయి శంకర్ వినయ్ సుకుమార్ పాల్గొన్నారు.

## యోగా పోటీలో ఆరు గోల్డ్ మెడల్స్ సాధించిన

# రోజ్ బడ్స్ స్కూల్ విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ప్రపంచ ఆక్యుపేషనల్ డే సందర్భంగా 3వ రాష్ట్రస్థాయి యోగా పోటీలను ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 27వ తేదీ ఆదివారం నాడు నిర్వహించారు. హైదరాబాద్ రామంతపూర్లో నిర్వహించిన ఈ పోటీలలో రాష్ట్రం నలుమూలల నుంచి యోగా స్టూడెంట్స్, టీచర్లు పాల్గొన్నారు. ఈ పోటీలలో రోజ్ బడ్స్ స్కూల్ చౌటుప్పల్ 6 గోల్డ్ మెడల్స్‌తో పాటు మొత్తం 14పతకాలనువిద్యార్థులు సాధించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెడల్స్ ఇచ్చి సత్కరించారు. తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ బేగం ఝూనీ గారు ప్రశంశించారు ఈ పోటీలలో 30 నుంచి 35ఏళ్ల లోపు కేటగిరిలో రోజ్ బడ్స్ స్కూల్ యోగా ట్రైనర్ సరిత ప్రథమ బహుమతి గెలుపొందారు. ఆమెకు ప్రశంసా పత్రాలను, మెడల్స్ ఇచ్చి సత్కరించారు.

## గంగారం మండల ప్రజలకు దీపావళి శు భాకాంక్షలు తెలిపిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు



గంగారం మండలం ప్రజలకు గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అసమానతల చీకట్లను పారదోలి తోటి వారి జీవితాల్లో వెలుగులు పంచేలా దివ్వెల పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## శాంతన్న యాదవ్ కు నివాళులర్పించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ప్రజా గొంతుక పెబ్బేర్

రాంపురం గ్రామానికి చెందిన శాంతన్న యాదవ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వచ్చిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాంతన్న యాదవ్ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని తెలిపారు.నిరంజన్ రెడ్డి వెంట బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాముల యాదవ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రి స్వామి, సీనియర్ నాయకులు పెద్దింటి వెంకటేష్ గారు, వడ్డే ఈశ్వర్,యువ నాయకులు సాయినాథ్ గారు, మజీద్, మధుగారు,మొగులయ్య, యాదగిరి,రాంపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండలు,నరసింహ,చిన్న రాములు,లక్ష్మన్న గారు,నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఏర్పాట్లు

ప్రజాగొంతుక న్యూస్, అక్టోబర్ 30, నేరేడ్మెట్



మేడ్చల్ జిల్లా, మల్కాజ్గిరి ఓల్డ్ నేరేడ్మెట్ లోని యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఏర్పాట్లు మొదలయ్యాయి. సదర్ సమ్మేళనంలో భాగంగా ఓల్డ్ నేరేడ్మెట్ లోని పంజా శ్రీకాంత్ యాదవ్ దాదాపు15 సంవత్సరాల నుంచి దున్నపోతును అలంకరించి ముడుగుల్లు దగ్గర వేసిన వేదిక వద్దకు తీసుకెళ్లి విన్యాసాలు చేసి అక్కడనుంచి మూడు గుళ్లలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై మురుగునీరు నిల్వకుండా మరమత్తులు







ఎంపీఓ భాస్కర్ గౌడ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పెద్ద గేట్ నుంచి మొదలుకొని చిన్న గేట్ బాబూ జగ్జీవన్ రామ్ ప్రధాన చౌరస్తా గ్రామ పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుపై మురుగునీరు పారు తుండడంతో బుధవారం నాడు ఎంపీఓ భాస్కర్ గౌడ్ రోడ్డుపై మురుగు నీరు పారకుండా ఆ పనులకు మట్టి తెప్పించి మరమత్తులు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తే గ్రామంలోని ప్రజలకు చాలా దుర్వాసన రావడం జరుగుతుంది. ముఖ్యంగా ఆ ప్రాంతంలో దోమలు పెరగడం వలన గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు.వెంటనే స్పందించి స్పందించి డోజర్,జెసిబి ట్రాక్టర్ల ద్వారా మట్టి వేయించి రోడ్డు శు భ్రంగా చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విదంగా చేయడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని భరోసా కలిపించారు.ఈ కార్యక్రమంలో కరోబార్ బిల్ కలెక్టర్ వెంకటయ్య, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను

# పకడ్బందీగా నిర్వహించాలి



నాగారం మున్సిపల్ కమిషనర్
ప్రజాగొంతుక న్యూస్ అక్టోబర్ 30, నాగారం.

కీసర మండలం, నాగారం పురపాలక సంఘం పరిధిలోని స్టార్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) గురించి ఎన్యుమరేటర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేలో భాగంగా కుటుంబ సభ్యులను నుండి తీసుకునే వివరాల జాగ్రత్తగా రాసుకోనీ ప్రతి ఇంటింటికి సర్వే చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన రఘు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన

## విజయానికి గుర్తుగా దీపావళి పండుగ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ స్కూల్లో బుధవారం దీపావళి వేడుకలు ఘనంగా చేశారు. పిల్లలు వివిధ రకాల పూలతో ముగ్గులు వేశారు మరియు దీపాలు వెలిగించి ఆటపాటలు తో సందడి చేశారు. అలాగే ఉపాధ్యాయులు చిన్న పిల్లలు గ్రీన్ కాకర్స్ మరియు చిచ్చుబుడ్లు కాల్చి సందడి చేశారు. స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపల్ ఉజ్జినీ మంజుల మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగని అభివర్ణించారు పిల్లలకు దీపావళి పండుగ గురించి వివరించారు. అలాగే పర్యావరణానికి హాని కలిగించకుండా దీపావళి పండుగ ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీపీ కృష్ణారావు మరియు కిడ్స్ జోన్ ఉపాధ్యాయులు కుమారి సుమలత స్వరూప భార్గవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వికారాబాద్, పరిగి, తాండూర్, మొయినాబాద్ ప్రాంతాల్లో లో తెలంగాణ వైద్య మండలి నాలుగు బృంధాలుగా ఆకస్మిక తనిఖీలు

పరిగి లో నకిలీ వైద్యుల పరుగో పరుగు... నకిలీ వైద్యుల గుండెల్లో గుబులు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-




వికారాబాద్ జిల్లాలో తెలంగాణ వైద్య మండలి నాలుగు బృంధాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.వికారాబాద్,పరిగి,తాండూర్ ప్రాంతాల్లో 30 మంది నకిలీ వైద్యుల సెంటర్ లపై తనిఖీలు నిర్వహించి అర్హత లేకుండా వైద్యం చేస్తూ,చట్ట విరుద్ధంగా, ఆశాస్త్రియంగా ఆంటిబయోటిక్స్. స్టేరోయిడ్స్ వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ వైద్యులు, ఆర్ఎంపి,పీఎంపీ లను గుర్తించి తగు ఆధారాలు,ఉపయోగిస్తున్న మందులని సేకరించారు. పరిగి లో తనిఖీల విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న నలుగురు నకిలీ వైద్యులు తాళాలు వేసి పరారు అయ్యారు. వికారాబాద్ జిల్లాలో మొదటి సారి టీజీఎంసీ తనిఖీ నిర్వహించడం జిల్లా అంతటా చర్చనీయంగా మారింది.ఈ 20 మంది నకిలీ వైద్యుల పైన నేషనల్ మెడికల్ కౌన్సెలింగ్ (ఎన్.ఎం.సి) చట్టం 34,54 ప్రకారం కేసు వేయనున్నట్లు, వీరికి సంవత్సరం జైలు శిక్షతో పాటు 5 లక్షల వరకు జరిమానా వేసే అవకాశం ఉంది వైస్ చైర్మన్ డా శ్రీనివాస్ తెలియ చేశారు.ఆర్ఎంపి, పీఎంపీలు వైద్యులు కారని వారు అర్హతకి మించి ఆశాస్త్రియ వైద్యం చేస్తున్నారని ఇటువంటి నకిలీ వైద్యుల అందరిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఈ సెంటర్ లని క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం ప్రకారం సీజ్ చేయాలనీ వికారాబాద్ జిల్లా వైద్యధికారికీ సిఫార్సు చేయనున్నట్లు చైర్మన్ డా మహేష్ కుమార్ తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) అడ్మినిస్ట్రేటివ్ కమిటీ చైర్మన్ డా ఆనంద్,సభ్యుడు డా.విష్ణు, డా.ఇమ్రాన్ అలీ,కో అప్ట్ సభ్యులు డా.ఫణి, డా.అరుంధతి,సాయి,డా.విజయ్, డా.యం.రాజీవ్,వికారాబాద్ జిల్లా ఐఎంఏ సభ్యులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం ఖిల్లాబజార్

భక్తులకు మనవి ప్రజా గొంతుక అక్టోబర్ 30 డివిజన్ ప్రతినిధి

సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ మిత్రులకు కార్తీకమాసం శుభాకాంక్షలు క్రోధినామ సంవత్సర కార్తీకమాస ఉత్సవాలు తేది: 02-11-2024 శనివారం నుండి 01-12-2024 ఆదివారం వరకు శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం లో ప్రతిరోజు ఉదయం 5:00 గంటలకు శ్రీ మహాగణపతి పూజ, 5:30 ని!!లకు సుప్రభాతం, 6:00 గంటల నుండి మూల విరాట్ స్వామి వార్లకు అభిషేకములు, మహా మంగళహారతి, స్వామివార్లకు నివేదన పూజలు గోత్రనామాలతో జరుపబడును. బంధుమిత్రులు, భక్తులు, మహాశయులందరూ దేవాలయం లో జరిగే కార్తీకమాస ప్రత్యేక నిత్య పూజలలో.... "తమరి కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించుటకు భక్తులు వారి గోత్రనామాలు, పూర్తి వివరాలు మరియు 251/- రూపాయలు దేవలయం వారికి చెల్లించి రసీదు పొంది అధిక సంఖ్యలో గోత్రనామాలు నమోదు చేయించుకుని ప్రత్యేక గోత్రనామాల పూజ పాల్గొనగలరు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్ల దివ్య మంగళ ఆశీస్సులు పొందగలరని మనవి.

ఇట్లు
శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం ఖిల్లా బజార్, దేవరకొండ. పూర్తి సమాచారం కొరకు సెల్ నెంబర్స్: 9440404858, 9885895306, 9951023976, సంప్రదించగలరు.





శ్రీ ఆంజనేయ, రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాల్యయం ఖిల్లా బజార్

## పంటలన్నిటికీ న్యాయమైన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

ఏ ఐ పి కె ఎస్ డిమాండ్..... ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



పత్తికి సమగ్ర రేటు నిర్ణయించి,క్విం టాకు 18,500 చెల్లించాలని వైరా తహసిల్దార్ కు ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలన్నిటికీ స్వామివాధన్ కమీషన్ విఫార్సులు ప్రకారం. సమగ్ర ఖర్చుల ప్రాతిపరిన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేం ద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోళ్ల అన్ని జిల్లాల్లో వేగవంతం చేయాలన్నారు.వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీ అరికట్టాలని తేమ పేరుతో పంట ధరలు తగ్గించరాదని, అకాల వర్షాలకు తడిచిన పత్తి, వరి, మొక్కజొన్నలను ప్రభుత్వం ఎం ఎస్ పి ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, వంట ఉత్పత్తులు తడవకుండా టార్పాలిన్లు ఉచితంగా సరఫరా చేయాలన్నారు.షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా -రబీ కలిపి రూ. 15 వేల రూపాయలు రైతు ఖాతాలో వేయాలనీ, దొడ్డు, సన్న ధాన్యంతోపాటు అన్ని పంటలకు రూ. 500 బోనస్ చెల్లించాలని, పసుపు, మిర్చి, చెరుకుకు ఎం ఎస్ పి ప్రకటించాలని, 50 సం?రాలు నిండిన రైతుకు, వ్యవసాయ కార్మికులకు పెన్షన్ నెలకు రూ. 10 వేలు ఇవ్వాలన్నారు.రైతు బీమా, పంటల బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలాన్నారు.అసులు చేయాలని, ధరణి సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలను చెపట్టాలన్నారు. అందులో, వరి 60 లక్షల ఎకరాలు, పత్తి 63.63 లక్షల ఎకరాల్లో ఇతర పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా, కానీ, వరి 60.30 లక్షల ఎకరాల్లో సాగయి 146.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని, ఇందులో సన్నాలు 86.8 లక్షల ఎకరాల్లో 88.00 లక్షల మేరిక్ టన్నులు సన్న ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా, వీటి కొనుగోలుకు 7120 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వీటికి తోడు సహకార సంఘాలు, టీకేపీ, ఇతర కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు.పత్తి సాగు రాష్ట్రంలో 48,76,043 వికరాల్లో సాగయింది. దిగుబడి 26.33 లక్షల టన్నులు వస్తుందని అంచనా. ఈ విధంగా పత్తి, వరితోపాటు అన్ని పంటల అంచనాలకు తక్కువగా సాగయినాయన్నారు . కాలం రైతుకు సహకరిస్తుందని నిపుణులు ప్రకటించినప్పటికీ,ఉపయోగం లేదన్నారు. కనుక పత్తికి తింటాకు 18500 ఇచ్చి రైతులను ఆదుకోవాలని మధ్య దళారులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాసులైన ఖమ్మం జిల్లా నాయకులు సి.వైపుల్లయ్య, కే అర్జున్ రావు,టి యు సి ఐ వైరా ఏరియా కార్యదర్శి ఎలదండి బాబు, కుదురుపాక దర్గయ్య తదితరులు పాల్గొన్నరు.

## కేంద్ర హెూం వ్యవహారాల సహాయ

### మంత్రి బండి సంజయ్ ని కలిసిన భూనిర్వాసిత రైతులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ భువనగిరి గజ్వేల్ త్రిబుల్ ఆర్ భూనిర్వాసిత రైతులు ప్లాట్ ఓనర్లు కేంద్ర హెూం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ ని హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా రైతులు నార్త్ సైడ్ త్రిపల్ ఆర్ అలైన్మెంట్ నీ ఓ ఆర్ ఆర్ నుండి 28 కిలోమీటర్ల కి పరిమితం చేశారని దీనివలన చౌటుప్పల్ భువనగిరి గజ్వేల్ మున్సిపాలిటీలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నవని, 40 కిలోమీటర్లకు అలైన్మెంట్ మార్చితే మున్సిపాలిటీ విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని, మున్సిపాలిటీ లోని భూముల బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా 2-5 కోట్లు, హెచ్ఎండిఏ ప్లాట్లు గజానికి సుమారుగా 20వెలు ఉండగా, ప్రభుత్వం మాత్రం నష్టపరిహారము ఎకరాకి 20 నుంచి 30 లక్షలు, హెచ్ఎండి ప్లాట్లలో గజానికి 5-6 వేలు వరకే ఇస్తా మంటున్నారని, గతంలో తమ భూములను ప్రభుత్వ ప్రాజెక్టులు అయిన నేషనల్ హైవేల కోసం, విద్యుత్ స్తంభాల కోసం మరియు నీటి కాలువల కోసం కోల్పోయామని ఇప్పుడు ట్రిపులర్ వలన ఉన్న కాస్త భూమి కోల్పోతున్నామని దీనివలన రైతులు బిచ్చగాళ్ళు అయిపోయే పరిస్థితి వచ్చిందని వాపోయారు.సౌత్ సైడు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్లకు చేస్తున్నట్లుగా నార్త్ సైడ్ అలైన్మెంట్ ని కూడా శాస్త్రీయబద్ధంగా 40 కిలోమీటర్లుకి మార్చాలని లేదా బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇస్తూ జీవనోపాధి ఇప్పించాలని కోరారు. తర్వాత మంత్రి గారు సానుకూలంగా స్పందిస్తూ దీనిపైన విచారణ జరిపి రైతులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి,భూ నిర్వాసితులు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి పెద్దేటి బుచ్చిరెడ్డి, బిజెపి మండల నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మరుపాక లింగం గౌడ్ మరియు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, చింతల సుధాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాల శ్రీశైలం యాదవ్,జాల జంగయ్య యాదవ్, జాల వెంకటేష్ యాదవ్ జాల నరసింహ గుండె బోయిన గాలయ్య, వేణు యాదవ్, భోగయ్య, ప్రకాష్ రెడ్డి ,జోసెఫ్, కార్తీక్ ,కనకరాజు ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో నడుస్తున్నది రైతు ప్రభుత్వం .ఎమ్మెల్యే విజయ రమణారావు.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



. సుల్తానాబాద్ మండలం సుద్దాల, రేగడి మద్దికుంట, అల్లిపూర్, రాముని పల్లి, కనుకుల, మంచిరామి, తొగర్రాయి గ్రామాల్లో ఈరోజు సింగిల్ విండో, ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భాగస్వామ్యం, వారి ఆశీస్సులతోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు వరి నాట్లు వేసింది మొదలుకొని పంటలకు సాగునీరు అందించడం, వడ్లు అమ్మే వరకు తాను వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్టు చెప్పారు. రైతుల ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని చెప్పారు. అందుకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి తిరిగి పంటలకు పెట్టుబడి కోసం రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత సీజన్లో రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఒక రైతుకు పరిమితి లేకుండా ప్రతి క్వింటాలుకు బోనస్ చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదన్నారు. ఏనాడు రైతుల సంక్షేమం పట్టని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తోందని, ఇలాంటి నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే దీపావళి చెడుపై మంచిని సాధించిన విజయానికి ప్రతీక దీపావళి

శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



చెడుపై మంచిని సాధించిన విజయానికి ప్రతీకగా బాణసంచా కాల్చి దీపావళి పండుగను నేడు జరుపుకోవాలని స్థానిక శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయం ప్రధాన అర్చకులు, అర్చక సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ, బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరకాసురుడు అనే రాక్షసుడుని సంహరించిన మరుసటి రోజు అతడి నుంచి విముక్తి లభించిన ఆనందంలో దీపావళి జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి,కాగా లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా దీపావళి జరుపుకుంటారని రామాయణం చెబుతుంది. ప్రతి ఇంటా కాంతులు విరజిమ్మి ప్రజలు సుఖసంతోషాలతో ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## కుక్కల దాడిలో గాయపడ్డ బాలున్ని పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ .

ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం



రామగుండం పట్టణంలోని టెంపుల్ రోడ్ లో వీధి కుక్కల దాడిలో గాయపడి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సయ్యద్ ఆయమాన్ (3) తీవ్రమైన గాయాలకు గురికాగా విషయం తెలుసుకున్న రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పరమర్శించారు. గాయపడ్డ బాలుని ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు, రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్,మైనార్టీ శాఖ అధ్యక్షులు ఎండి అధారుద్దీన్ తదితరులు ఉన్నారు..

## గ్రీన్ గ్రో పాఠశాలలో దీపావళి పర్వదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

హిందువుల పవిత్ర పండుగలలో ఒకటైన దీపావళి పండుగ వేడుకలను బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక పరిధిలోని గ్రీన్ గ్రో పాఠశాలల యందు కన్నుల పండుగగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో దీపాలను వెలిగించి,పూలతో అలంకరించారు. మొదట కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవిని పూజించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి దీపావళి పండుగ ప్రశస్తిని అందరికీ తెలియజేశారు. చెడుపై మంచి విజయాలకు గుర్తుగా అజ్ఞానం అనే చీకట్లను తొలగించి, కష్టాలను రూపుమాపి అందరి జీవితాల్లో వెలుగులు పంచేలా ఈ దీపావళి కొనసాగాలని ఆశించారు.కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు బాణాసంచా కాలుస్తూ ఆనందించారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిల పంపకం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బి ఆర్ ఎస్ సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

తెలంగాణ ప్రజలపై 18,500 కోట్లు విద్యుత్ చార్జీల భారాన్ని మోపకుండా బిఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపుదల ఆపినందుకుగాను రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు బిఆర్ఎస్ పార్టీ సంబరాలను మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ పేద మధ్య తరగతి వారిపై భారం మోపాలని చూసిన ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ యొక్క కుట్రను పసిగట్టి కేసీఆర్ చేసిన హెచ్చరికలకు విద్యుత్ చార్జీలున్న పెంచకుండా అడ్డుకున్న కేసీఆర్ పేదల పక్షాన ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, మధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి, చావా వేణు, కోన నరేందర్ రెడ్డి, వంగవీడు మాజీ సర్పంచ్ పద్మావతి వీరారెడ్డి కురేష్ చారి పరిశ శ్రీనివాసరావు మురళి వేల్పుల శివ మధిర ఏం సి మాజీ వైస్ చైర్మన్ తదితరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టి డబ్ల్యూ జేఎఫ్ యూనియన్ కు అయిత రాధాకృష్ణకు ఎలాంటి సంబంధం లేదు

టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అయిత రాధాకృష్ణకు టిడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే రాధాకృష్ణ అనే వ్యక్తి సంఘం పేరు చెప్పి ఎలాంటి కార్యక్రమాలకు పాల్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్)బాధ్యత వహించదు.అతనిపై చర్యలకు చట్టాన్ని ఆశ్రయించవలసి ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వచ్చే నెల 3 నుండి 5 వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం



సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, హైదారాబాద్ మరియు శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారిచే అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అంబేద్కర్ ప్రజా భవన్ లో వచ్చే నెల 03-11-2024 నుండి 05-11-2024 వరకు సమయం ఉదయం: 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం నిర్వహించడం జరుగుతుందని సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ అన్నారు. బుధవారం ఆమె వాల్ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ నియోజకవర్గ ప్రజలను కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన సుర్వి నరసింహా గౌడ్





ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో.1) మారుపాక సంధ్య దయాకర్ 2) సుక్క ముత్తయ్య ఇద్దరికీ సీఎం సహానిధి చెక్కులు అందజేసిన చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గ్రామశాఖ ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్ గౌడ్ సుక్క కృష్ణయ్య ఉడతల నరసింహ దొనకొండ పాపయ్య సరిపల్లి మారయ్య దొనకొండ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటువ్యాధి,గర్భ కోశ చికిత్స శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోండి.



పశు వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరి.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

పశువులకుగాలికుంటూ వ్యాధి మరియు గర్భకోశ వ్యాధుల నివారణకు గానుగ్రామాలలోనిర్వహించినవైద్య,శిబిరాలనురైతులుసద్వినియోగం చేసుకొని పశువులు వ్యాధులబారినపడకుండాకాపాడుకోవాలని మండలపశువైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరి రైతులకుతెలియజేశారు బుధవారంఎర్రవల్లిమండలం రాజశ్రీ గార్లపాడు గ్రామంలో పశువులలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంతో పాటు గర్భకోష వ్యాధి చికిత్స శిబిరంఏర్పాటుచేయడం జరిగింది.ఈ శిబిరంలోఎదకురాని పశువులకు మరియు చూడి కట్టనిపశువులకు పరీక్షలు చేసి చికిత్స అందించడం జరిగిందని డాక్టర్.భువనేశ్వరితెలియజేశారు. ఈ శిబిరాన్ని జిల్లా పశువైద్యమరియు పశు సంవర్ధకశాఖఅధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు శిబిరాన్ని సందర్శించి తానే స్వయంగా కొన్ని పశువులకు పరీక్షలు నిర్వహించడంజరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లుపాడిరైతులతోమాట్లాడుతూ,పశువుల్లోపోషణవిలువల ప్రాముఖ్యతనువివరించారు. సరైన పోషణలో సకాలంలో పశువులు చూడికట్టడం,పాలఉత్పత్తి,దూడలఎదుగుదల సాధ్యమని డాక్టర్ వెంకటేశ్వర్లు రైతులకు తెలియజేశారు.ఈ శిబిరంలో(16) గేదె జాతి (5) ఆవులకు చికిత్సలు అందించడం జరిగిందని(30) తెల్ల పశువులకు గాలికుంటు టీకాలు వేయించడం జరిగిందనిడాక్టర్,భువనేశ్వరి తెలిపారు.ఈ కార్యక్రమంలోడాక్టర్లు వెంకటయ్య, వెంకట్ రాజు,ప్రియాంక,సిబ్బంది ప్రభాకర్, రామకృష్ణ, గోపాలమిత్రసూపర్వైజర్,జయసింహ తదితర గోపాలమిత్రలుపాల్గొన్నారు.

## యం బి బి ఎస్ సీటు సాధించిన నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



మధిర ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో.......
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మందా అశోక్

వైరామున్సిపాలిటీ పరిధిలో గల 15వ వార్డు దిద్దుపుడికి చెందిన కొనకంచి జోజి - ప్రకాశమ్మ దంపతుల మనవరాలు పానెం.శ్రీ హర్షిత చిన్నతనంలోనే తల్లిని కోల్పోయింది. ఆ తరువాత తండ్రి ఆదరణ దక్కకపోగా, శ్రీ హర్షిత మరియు తన చెల్లిని కూడా వదిలేసి తండ్రి దూరంగా ఉంటున్నాడు. దీంతో ఆడపిల్లలు ఇద్దరినీ జ్యోజి దంపతులు కూలి పని చేసుకుంటూ వారిద్దరిని అన్ని తామై పెంచి పెద్ద చేశారు. శ్రీ హర్షిత 7 నుండి 10వ తరగతి వరకు బోనకల్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి 10వ తరగతిలో 10జిపిఏ సాధించింది. ఇంటర్మీడియట్ లో బైపీసీ తీసుకొని ఖమ్మం లోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో చదివి 966 మార్కులు సాధించింది. లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని నీట్ లో జాతీయస్థాయిలో 2 లక్షలు, రాష్ట్రస్థాయిలో 4,530 ర్యాంకు సాధించడంతో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు దక్కింది.తన మనవరాలు ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు జోజీ దంపతులు సంబరపడ్డారు. కానీ శ్రీ హర్షితకు కాలేజీ, హాస్టల్ ఫీజులు పుస్తకాలు మరియు ఇతర ఖర్చులకు చేతిలో చిల్లిగవ్వ లేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో సోషల్ మీడియా ద్వారా మధిర డిపో ఉద్యోగులకు సమాచారం తెలియగా వెంటనే స్పందించి తమ వంతు సహాయంగా 12,000/- రూపాయలను మధిర డిపో మేనేజర్ డి.శంకర్రావు ఆధ్వర్యంలో శ్రీహర్షితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి. వెంకటేశ్వరరావు యం రామచంద్ర రావు అరుణకుమారి డి .శ్రీనివాసరావు, ఎస్ కె నాగుల్ మీర, ఎస్ కె కాలేష, చిన్నబాబు డి దేవయ్య జె వీ కృష్ణారావు సివిహె కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంపేస్తున్న స్ట్రీట్ ఫుడ్.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్కడపడితే అక్కడ, ఏదిపడితే అది.. లాగించేస్తున్నాం.చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఇష్టమైన స్నాక్స్ ను ఆరగించేస్తున్నాం.. అయితే.. స్ట్రీట్ ఫుడ్స్ తినడం వల్ల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని హెచ్చరిస్తున్నారు డాక్టర్లు. హైదరాబాద్ లో ఓ మహిళ తనకు ఇష్టమైన మోమోస్ తిని ప్రాణం పోగొట్టుకుంది. అంతకు ముందు షవర్మా తిని చాలా మంది అస్వస్థతకు గురయ్యారు. పానీపూరి. బహుశా దీన్ని ఇష్టపడని వారు ఉండరేమో.సాయంత్రం అయ్యిందంటే చాలు.. కొందరు పానీపూరి బండి వద్ద క్యూ కట్టేస్తుంటారు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరూ అమితంగా ఇష్టపడే పానీ పూరి.. స్ట్రీట్ ఫుడ్ లో అత్యంత ప్రమాదకరమైనది వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇందులో డేంజరస్ బ్యాక్టిరియాతో పాటు రసాయనాలు కూడా ఉంటాయని అంటున్నారు. అంతేకాదు పానీపూరిలో ఉపయోగించే వడకట్టని నీరు వల్ల కలరా బారిన పడే ప్రమాదం ఉందని అంటున్నారు. కొన్నిసార్లు మసాలా నీటిలో ఉపయోగించే సింథటిక్ రంగులు కూడా మన ఆరోగ్యంపై పెను ప్రభావం చూపిస్తాయి. పానీపూరి వల్ల గుండె జబ్బులు, ఇమ్యూనిటీ డిజార్డర్స్ వంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

## ఐమాక్స్ లైట్లకు మోక్షం



పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిధుల నుండి వెలిసిన వెలుగు దివ్వేలు
పీరంపల్లి గ్రామంలో ఐమాక్స్ లైట్లు ప్రారంభం
మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు జంగయ్య,ఆనంద్,మాజీ వార్డు మెంబెర్ మోత్కూర్ వెంకటయ్య

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిధులనుండి ఐమాక్స్ లైట్లు ప్రారంభించినారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు, పార్టీ యువ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వీధి వెలుగు కార్యక్రమంలో భాగంగా మా పీరంపల్లి గ్రామానికి ఐమాక్స్ స్తంభము మరియు లైట్లను విడుదల చేసినందుకు మా గ్రామం నుండి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతయ్య,నర్సిములు,పార్టీ ముఖ్య నాయకులు మరియు యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలలో భాగంగా, దీపావళి పండుగకు ఇందిరమ్మ ఇల్లు: ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్

**ప్రజా గొంతుక న్యూస్**



ములుగు అక్టోబర్ 30: ములుగు జిల్లా, గోవిందరావు పేట మండలం, చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి మీడియా సమావేశం నిర్వహించగా.ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో గిరిజన యూనివర్సిటీ మంజూరు అయిన యూనివర్సిటీకి భూమినీ కేటాయించలేక పోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం వారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే భూమిని కేటాయించ డం జరిగిందని అన్నారు.

ములుగు జిల్లాకు గిరిజన విశ్వ విద్యాలయం మంజూరు అయింది కూడా సీతక్క పోరాట ఫలమే, అదేవిధంగా ఏటూరు నాగారం రెవిన్యూ డివిజన్ కావాలని కొరగా మొన్నటి రోజున జరిగిన కేబినెట్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రాన్ని రెవిన్యూ డివిజన్ గా ఉత్తర్వులు జరిచేయగా, ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.నిన్నటిరోజు చూస్తే కేటీఆర్, హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు, వారికి ఒక్కటే చెప్పుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మీ ప్రభుత్వం లాగా కాదు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించారు, గృహ జ్యోతి ద్వారా ప్రతీ కుటుంబాని కి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500/- రూపాయలకే, గ్యాస్ సిలిండర్, ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసినా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీరూ అధికారం పోయిందని బాధలో ఉండి తప్పుడు ఆరోపణలు ప్రచారాలు చేసినంత మాత్రాన భయపడే వారు ఎవరూ లేరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. మీ ప్రభుత్వ అయంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామంటూ మాయమాటలు చెప్పి వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నది మీరు.మా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ అన్నగారు నిరుద్యోగ వ్యవస్థను రూపు మాపుతూ, ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం డి.ఎస్.సి. 11062 వేల ఉద్యోగాలు భర్తీ చేసి వారికీ నియామక పత్రాలు అంద జేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, అలాగే గ్రూపు ఉద్యోగాలు కూడా భర్తీ చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం మా ప్రభుత్వం అని అన్నారు.దీపావళి పండుగని ఫామ్ హౌస్లలో డ్రగ్స్ మాఫీయా నడిపిస్తున్న బాగోతం మిది అడిగితే మా బామ్మర్ది కుటుంబం దీపావళీ పండగ జరుపుకుంటున్నారు అని అంటున్నారు దీపావళి పండుగ అయితే మత్తు పదార్థాలు డ్రగ్స్ ఎక్కడి నుంచి పుట్టుకొచ్చాయి కేటీఆర్ , హరీష్ రావు చెప్పాలి.?బీ.ఆర్.ఎస్ నాయకులరా... మీ యువరాజు కేటీఆర్ పేరు బయటకి వచ్చింది కాబట్టి రాజకీయాల్లోకి కుటుంబాన్ని లాగుతున్నారని నెత్తి నోరు కొట్టుకుంటున్నారు మీ కేటీఆర్ కు మాత్రమే కుటుంబం ఉందా. మా నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్ గారినీ అర్ధరాత్రి వేళ ఇంట్లోకి వెళ్లి అన్యాయంగా అరెస్టు చేసినప్పుడు గుర్తుకు రాలేదా కుటుంబం, కుటుంబ విలువలు, అది కక్ష సాధింపు దిగజారుడు రాజకీయం కాదా!.. మీ నాయకులది .? అంతే కాదు ఫోన్ టాపింగ్ చేసి భార్యాభర్తల ప్రైవేట్ విషయాలు విన్న నీతిమాలిన దిగజారిన బ్రతుకులు మీవి..మీరు మాట్లాడుతున్నారా కుటుంబాల గురించి కక్ష సాధింపుల గురించిసోషల్ మీడియాలో చూస్తే, ములుగు జిల్లా ప్రజలను విడిచి పెట్టి వేరే ఇతర రాష్ట్రాలలో తిరుగుతుందని మంత్రి వర్యులు సీతక్క మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. మీకు తెలిసి మాట్లాడుతారో తెలియక మాట్లాడుతారో కానీ, మా నాయకురాలు ప్రజల మనిషి, ప్రజా నాయకురాలు కాబట్టి ప్రస్తుతం అల్ ఇండియా మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాబట్టి ఏ రాష్ట్రంలోనైన ఎన్నికలు జరిగేటప్పుడు ఎన్నికల ఇంచార్జి గా నియమిస్తారు, అలాగే ములుగు జిల్లాలో వారానికి మూడు లేదా, నాలుగు రోజులు పర్యటిస్తారు. అదేవిధంగా మా నాయకులు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న కూడా, నియోజక వర్గంలో పర్యటిస్తూ ఎప్పటి కప్పుడు వారి సమస్యలను సీతక్క కి చేరవేస్తారు అని అన్నారు. మీ పాలనలో ట్రాప్ చేసి రాజకీయం చేసారు కాబట్టే, మేము కరెక్ట్ రూటులో నడుస్తూ పేదోడి ఇంట్లో వెలుగులు నింపే ప్రయత్నం మా ప్రభుత్వం, మా నాయకులు చేస్తున్నారు అనీ అన్నారు.గత ప్రభుత్వంలో రైతులు ఎంతగా ఇబ్బంది పడ్డారో రైతు కుటుంబలకు తెలుసు, క్వింటాల్ కి పది కిలోల చొప్పున దళరులుగా దోచుకోవడం, మిల్లర్స్ కూడా రైతులను ఇబ్బంది పెట్టగా, కల్లాల దగ్గర రైతులు కాపలుగా ఉండలేక చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసు. మా ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుంది కాబట్టి, ఇప్పుడు రైతులు అనందపడుతున్నారనీ, సన్న వడ్లులకు 500/- రూపాయలు బోనస్ ప్రకటించడంతో నిజంగా దీపావళీ పండగ వచ్చినట్టుగా వాళ్ళు ఆనందం వెళ్ళు విరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోనగాని సారయ్య గౌడ్, సీనియర్ నాయకులు చుక్క కొమురయ్య, యూత్ నాయకులు గజ్జెల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ జీవితం భావితరాలకు ఆదర్శం

ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు ఎర్ర జెండా ముద్దుబిడ్డ ఏపూరు ఎర్ర సూర్యుడు ఎంసిపిఐయు వ్యవస్థాపకులు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ జీవితం భావితరాలకు ఆదర్శమని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న,సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం గట్టిగల్లు గ్రామంలో ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం ఏపూరి గ్రామంలో జన్మించిన ఓంకార్ చిన్నతనము నుండి కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడై ఎర్రజెండా చేత పట్టి దున్నేవానికి భూమి కావాలని భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం నిలబడి నల్గొండ, వరంగల్, ఖమ్మం కరీంనగర్ ప్రాంతాలలో పోరాటాలు నిర్వహించి పేద ప్రజల పక్షాన నిలబడిన గొప్ప మహానుభావుడు ఓంకార్ గారు అని వారు అన్నారు 1972 సంవత్సరంలో నర్సంపేట శాసనసభ స్థానం నుండి 1994 వరకు వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది 22 సంవత్సరాలు శాసన సభ్యునిగా ఉండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అణగారిన కులాలు అట్టడుగు వర్గాలు అభివృద్ధి కావాలని ప్రజల సమస్య తన సమస్యగా భావించి అసెంబ్లీలో రెండున్నర గంటలు ప్రజల కోసం అనర్గళంగా మాట్లాడిన గొప్ప మహానుభావుడు ఓంకార్ గారునాటి పీపుల్స్ వారు నక్సలైట్లు అనేకసార్లు ఆయన పై హత్యా ప్రయత్నం చేసినప్పటికీ మృత్యుంజయుడుగా ప్రజల పక్షాన నిలిచాడు కమ్యూనిస్టులు ఐక్యం కావాలని ఏడు కమ్యూనిస్టు పార్టీ చేసి కన్వీనర్ గా వివరించి ఆ తర్వాత తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలను ఒకే వేదిక మీదికి తీసుకొచ్చిన ఘనత ఓంకార్ ది తాను బ్రతికి ఉన్నంతకాలం ఏ రాజకీయ పార్టీలకు తన హార్దిక అవసరాల కోసం వ్యక్తిగత స్వలాభాల కోసం ఎక్కడ రాజీ పడలేదు నీతిగా నిజాయితీగా తాను బ్రతికి ఉన్నంతకాలం పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం నిజాయితీగా నిలబడ్డ కామ్రేడ్ ఓంకార్ అని వారి జీవితం వారి జీవితం భావితరాలకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మోరపాక ఉగ్రయ్య, బచ్చు కోటయ్య, వెంకటేశం, శ్రీ శ్రీరాములమ్మ, జాని సాబ్, ఎల్లమ్మ, పూలమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు

## సఖి కేంద్రాన్ని మహిళలు ఉపయోగించికోవాలి. సీనియర్ సివిల్ జడ్జి. నాగరాణి.

ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్. అక్టోబర్. 30.24.




మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా మహిళల మరియు బాలికలపై జరిగే హింస నుండి రక్షణ కల్పించుటకు సఖి కేంద్రంలో 5 ప్రకారం సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. ఉచిత న్యాయ సేవలో భాగంగా ఈరోజు సఖి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ సేవ సదస్సులో గౌరవ సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ మరియు ఇంచార్జ్ సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి మేడం గారు సమావేశాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఇందులో ముఖ్యంగా సఖి కేంద్రం ద్వారా కోర్టులో ఉన్న డివిసి కేస్ మహిళలతో ముఖాముఖి చర్చలు జరిపించి వారి యొక్క కేసుల వివరాలను స్పష్టంగా తెలుసుకున్నారు అనంతరము జడ్జి గారు మాట్లాడుతూ చట్టపరంగా మహిళలకు రకరకాల చట్టాలు రక్షణ కొరకు ఉన్నాయి కాబట్టి తప్పకుండా మహిళలకు న్యాయం జరిగేలాగా చట్టం సహకరిస్తుందని స్త్రీలకు భరోసానిచ్చారు వీటితోపాటు వివాహ బంధంలో సాంప్రదాయాలు, ఆచారాలు కట్టు బాట్లతో కూడుకొని వివాహ బంధ ఉంటుందని కాబట్టి వివాహ బంధాన్ని స్త్రీ పురుషులు గౌరవించాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు . వివాహం తర్వాత కుటుంబంలో ఒకరినొకరు అర్థం చేసుకునే క్రమంలో తెలిసి తెలియక తప్పులు జరిగినప్పుడు వాటినుండి బయటపడుటకు స్త్రీలు చాకచక్యంగా వ్యవహరించాలని అందుకు తగు నైపుణ్యాలను పెంచుకోవాలని వివరిస్తూ స్త్రీలు చిన్న చిన్న విషయాలకు తొందరపడి నిర్ణయాలు తీసుకొని భర్త దగ్గర నుండి బయటకు వచ్చేస్తే భార్యాభర్తల మధ్య దూరం పెరిగి సమస్యలు ఇంకా పెద్దవయ్య అవకాశాలు ఉంటాయి కాబట్టి ఒకరినొకరు అర్థం చేసుకుని సమస్యలను తగ్గించుకొనుటకు ప్రయత్నం చేస్తే కుటుంబ బాంధవ్యాలు బాగుంటాయని తెలియజేశారు. వివాహం బంధం లో తన కూతురు పై ప్రేమ గౌరవంతో అంతే గౌరవంతో తన కూతురు యొక్క భర్త, అత్తమామలపై అంతే గౌరవాన్ని చూపిస్తారు ఇది కేవలం వారిపట్ల గౌరవంతో మాత్రమే కానీ వారిపట్ల వారికి తక్కువ భావనతో మాత్రం కాదు ఈ విషయాన్ని సదరు భర్త మరియు వారి కుటుంబ సభ్యులు గమనించి వారి ఇంటి కోడల్ పై కూడా అంతే గౌరవంగా వెలగాలని చెప్పారు.ప్రస్తుతం గృహహింస %ఝింవ% మహిళలు ఎలాంటి మనోవేదనకు గురి కాకుండా తనపై తను గౌరవం నమ్మకం పెంచుకొనుటకు బయట సమాజంలో ఏదో ఒక పని చేసుకుని ఆర్థికంగా మెరుగుపడుతూ ఉండాలని ధైర్యాన్ని వెలబుచ్చారు వీటితోపాటు సఖి సెంటర్ ద్వారా కోర్టులో ఉన్న గృహ హింస కేసుల బాధిత మహిళల భర్తల మరియు వారి కుటుంబ సభ్యుల ను%ఊఋూూ% ద్వార పిలిచి ఇరువైపులా గౌరవమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం త్వరలోనే కల్పిస్తామని మేడం గారు హామీ ఇచ్చారు. అనంతరం సఖి అందిస్తున్న సేవల పట్ల సఖి సిబ్బందిని అభినందించారు ఈ సమావేశంలో సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భారతి గారు లీగల్ కౌన్సిలర్ ముదం నవీన్ గారు. మరియు సఖి సపోర్ట్ ఏజెన్సీ పద్మపాని సొసైటీ ఫర్ రూరల్ ఎక్సెన్స్ కోఆర్డినేటర్ అరుణిమ గారు సఖి సిబ్బంది మరియు 50 మంది మహిళ బాధితులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## అంగరంగ వైభవంగా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన బాదం ప్రవీణ్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.







ములుగు అక్టోబర్ 30: ములుగు జిల్లాలో రైస్ మిల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది. ములుగు మండలం ఇంచర్ల ఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా, ములుగు జిల్లా నూతన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బాదం ప్రవీణ్ తో పాటు, కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడితో పాటు, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ములుగు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని, ప్రస్తుతం అసోసియేషన్ పరిస్థితి వెనుక బడి ఉన్నప్పటికీ, తనవంతుగా సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైస్ మిల్లుర్ల పరిస్థితి అయోమయ వ్యవస్థలో ఉందని ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సరైన సమయంలో ప్రభుత్వాని కి నిర్నిత లక్ష్యాల మేరకు బియ్యాన్ని చేర వేస్తున్నామని తెలిపారు. తొందర్లో రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు జరుపుతామని తెలిపారు.అనంతరం రైస్ మిల్లర్ల నూతన అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రైస్ మిల్లర్ అధ్యక్షులుగా జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు తోట సంపత్ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు జగన్ రావు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మా లక్ష్యం వికసితభారత్

అత్యధికముగా బీజేపీ ప్రాథమిక సభ్యత్వ నమోదు..

ఓటర్లను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించింది




కుల్కచర్ల పట్టణ కేంద్రంలో గత వారం రోజుల నుంచి ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ చౌహన్ ఆధ్వర్యంలో 150 కి పైగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినారు అభినందించిన చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి,పరిగి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మారుతి కిరణ్ భూనేటికుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల పట్టణ కేంద్రంలో గత కొన్ని రోజుల నుంచి ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ చౌహన్ ఆధ్వర్యంలో 150 కి పైగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినారు.బీజేపీ సభ్యత్వం చేయించడంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ జానకిరామ్ చౌహన్ ను చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి,పరిగి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మారుతి కిరణ్ భూనేటి అభినందించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవ్వడానికి ప్రతి ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు.పరిగి నియోజకవర్గంలోనే కుల్కచర్ల మండల కేంద్రంలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించడం గొప్ప విషయం అన్నారు.ఇక మీదట మా లక్ష్యం వికసిత భారత్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,మండల బీజేపీ అధ్యక్షులు సూర్యకాంతం,చంద్రలింగం,బీజేపీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసిన సిపిఐ నాయకులు



ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా కొత్త కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించిన నారాయణరెడ్డి గారు ఈరోజు తన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని బొకే అందజేశారు. కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి, కే రామస్వామి ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు జిల్లాలోని ప్రజా సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లారు. సిపిఐ పార్టీ సూచించిన వివిధ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ నారాయణరెడ్డి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

సొసైటీ వైస్ చైర్మన్ కట్టం యర్రప్ప
ప్రజా గొంతుక అక్టోబర్ 30 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో దీపావళి పర్వదినం సందర్భంగా దమ్మపేట మండల సొసైటీ వైస్ చైర్మన్ కట్టాం యర్రప్ప అశ్వరావుపేట నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దీపాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు,దేశవిదేశాలలో స్థిరపడిన,నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. ఈ పండుగ సందర్భంగా పూజలు,నోములు భక్తిప్రపత్తులతో జరుపుకుంటారని,మిఠాయిలు,బహుమతులు పంచుకుంటారని కట్టం యార్రప్ప తెలిపారు. టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ప్రజలను కోరారు. ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని,శుభాలు జరుగాలని యార్రప్ప కోరారు.

## బిఆర్ఎస్ మండల కమిటీలు రద్దు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

భద్రాచలం నియోజకవర్గం లోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు సంబంధించిన బిఆర్ఎస్ మండల కమిటీలు కేంద్ర పార్టీ ఆదేశానుసారం రద్దు చేస్తున్నట్లుగా ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాలకు సంబంధించిన కొత్త నాయకత్వాన్ని నవంబర్ 4వ తేదీన నియోజకవర్గ నాయకుల అందరి సమన్వయంతో కొత్త నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ప్రకటిస్తామని తెలిపారు. అదేవిధంగా పార్టీని గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అన్ని పార్టీ కమిటీలను, అనుబంధ సంఘాల కమిటీలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి పార్టీకి పునర్ వైభవం దిశగా పార్టీని నడిపించాలని, అందులో భాగంగా జిల్లాకు ఈశాన్యాన ఉన్న భద్రాచలం నియోజక వర్గం నుండి పార్టీని కమిటీలను చేప్పట్టి భవిషత్ లో ప్రతిపక్ష పార్టీగా కెసిఆర్ నాయకత్వంలో ప్రజాపోరాటాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేసే వరకు పార్టీని సమన్వయంతో ఏకతాటిమీద నడిపించి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతేరేక నిర్ణయాలను ఎండగట్టి ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిచేలా ప్రజలను సిద్ధం చేస్తామని దానికి ప్రజలను సమీకరించి చైతన్యం చేసి ఈ ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో దోషిగా నిలబెడతామని రేగా కాంతారావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## కుటుంబ ఆర్థిక సామాజిక సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి.



నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి.
ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :

డిండి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ,మరియు కుల సర్వే ఎన్యుమరేటర్ల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి విచ్చేసి మాట్లాడుతూ సర్వే చట్ట ప్రకారంగా చేయవలసిన ప్రక్రియని, ప్రణాళిక బద్ధంగా, సమర్థవంతంగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఎన్యుమరేటర్లకు ఆమె సూచించారు. బాధ్యతాయుతంగా సర్వే నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా సక్రమంగా ప్రజలకు అందించుటకై ఈ సర్వే ఉపయుక్తంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి,డిండి తహసిల్దార్ అంబటి ఆంజనేయులు ,ఎంపీడీవో వెంకన్న ,ఎంపీ ఓ సత్యనారాయణ , ఎంఈఓ గొప్య నాయక్, ఏవో రామలింగేశ్వరరావు, ఎమ్మార్వో కార్యాలయ సిబంది సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ ఐ లు శ్యాం నాయక్, నరసింహ ,మాస్టర్ ట్రైనర్స్ జయరాజ్ ,పురుషోత్తం, జంగయ్య ,నాగరాజు 90 మంది ఎనిమరేటర్లు 9 మంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## లబ్ధి దారులకు గ్యాస్ సబ్సిడీ ప్రొసిడింగ్ లు అందజేసిన చౌడాపూర్ మండల అధ్యక్షులు అశోక్ కుమార్



ప్రజాగొంతుక,చౌడాపూర్: చౌడాపూర్ మండలంలోని

కిష్టంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా బుధవారం రోజున లబ్ధిదారులకు 500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,సీనియర్ నాయకులు రామ్మోహన్ శర్మ, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,గ్రామ పంచాయితీ కార్యదర్శి కల్యాణి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,కిషన్ నాయక్,కృష్ణజి,శేఖర్,దశరథం, నర్సింలు,ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను సందర్శించిన డిహెచ్ఎంవో



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

ఏకలవ్య బాయ్స్, గర్ల్స్ హాస్టల్ ను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య బుధవారం సందర్శించారు. హాస్టల్లోని వంటగది, పిల్లల డార్మెటరీస్, సిక్ రూమ్, టాయిలెట్స్ ను, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్కూల్ స్టాఫ్, పిల్లలతో మాట్లాడారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అలాగే పరిశుభ్రమైన, తాజా అయిన ఆహారం, నీరు మాత్రమే స్వీకరించాలని తెలిపారు. ఆరోగ్యపరమైన ఏ సమస్య వచ్చినా వెంటనే హాస్టల్లోని ఏఎన్ఎంకి తెలియచేసి దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హాస్టల్ సిబ్బందికి హాస్టల్ పరిసరాల్లో నీరు ఎక్కడా నిలువ లేకుండా చూడాలని, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి, సూపర్వైజర్ ఈశ్వరమ్మ మరియు ఏఎన్ఎం దుర్గా దేవి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంషాబాద్ మున్సిపాలిటీ ప్రజలందరికీ దీపావళి శుభాకాంకలు - యువ నాయకుడు తోకల మురళి కృష్ణ



ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో అక్టోబర్ 30 -

దీపావళి పండుగను పురస్కరించుకుని, శంషాబాద్ మున్సిపాలిటీ, ఎనిమిదో వార్డు ప్రజలకు, ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులకు, యువజన సంఘాల నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, మరియు మున్సిపాలిటీ సిబ్బందికి యువ నాయకుడు తోకల మురళి కృష్ణ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీపావళి అనేది అజ్ఞానంలో తారాడే మానవాళికి జ్ఞానవెలుగు చూపించే పండుగ అని పేర్కొన్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు కళావంతం చేస్తాయని, దీపావళి దీపాల పండుగ అనేది మన బతుకుల్లో ఆనందాన్ని, సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ ద్వారా మన జీవనంలో శాంతి, భద్రత, ఐక్యత, సంతోషం పెంపొందించాలని ఆయన కోరారు. అప్రమత్తంగా ఉండి పటాకులను కాల్చేటప్పుడు చిన్నారులను, యువతను దూరంగా ఉంచి, దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. దీపావళి పండుగ విశిష్టతలో భాగంగా లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సమృద్ధి, ఐశ్వర్యం సాధించాలని తెలిపారు.

## వాన నీటితో నిండిపోయిన రహదారి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామపంచాయతీ పరిధిలోని కోయిలగూడెం గ్రామామిలోకి వెళ్లే దారి వర్షం నీతో నిండి చెరువును తలపిస్తుంది పూర్తిగా రోడ్డు జలమయమై వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారింది చిన్న చిన్న వాహనాలు జారి వాన నీటిలో పడిపోవడం కూడా జరిగింది. ఈ సంఘటన ఎల్లంబాయి గ్రామపంచాయతీ పరిధిలోని వైన్స్ షాపు దగ్గర ఇటువంటి పరిస్థితి దాపురించిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు అధికారులు ఈ రోడ్డును బాగు చేయాలని వాన నీరు నిలవకుండా చూడాలని స్థానిక గ్రామాల ప్రజలు అధికారులను కోరారు. ఇదే దారి గుండా అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అందుచేత ప్రయాణం చేస్తే వారికి ఇబ్బంది కలగకుండా ఎటువంటి లోటు లేకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

గత వారం రోజుల క్రితం కొన్నే గ్రామంలో బుచ్చిమల్ల ఎల్లయ్య కుమారుడు వరుణ్ ప్రమాదవశాత్తు బండి పై నుండి పడి కాలు విరిగిన విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించాడు .రేకాడీతే గానే డొక్కాడని ఎల్లయ్య కుటుంబాన్ని ఆదుకున్నందుకు శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఇటికాల అభినయ్ చెవిటి శ్రీకాంత్ కొమ్ము ఐలయ్య కట్టమీద పెంటయ్య తదితరులు పాల్గొన్నారు



## కారు ను ఢీకొన్న లారీ

### వ్యక్తికి స్వల్ప గాయాలు

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్ సుల్తానాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న టీఎస్ 10 ఈ ఎల్ 99 61 నెంబర్ గల కారును కరీంనగర్ వైపు వెళ్తున్న కే ఏ 01 ఏఎన్ 14 20 నెంబర్ గల భారీ వాహనం వెనుక నుండి ఢీ కొట్టిన ఘటన దుబ్బపల్లి గ్రామ సమీపాన చోటు చేసుకున్నది. ఈ ఘటనలో కారు వెనక భాగం పెద్ద ఎత్తున నష్టం వాటిల్లినది. వాహనం నడుపుతున్న ఇరుకుల వీరేశం కు స్వల్ప గాయాలు జరిగినవి.



